# S T U A P

## గౌరవనీయులైన మండల విద్యాశాఖాధికారులకు&మండల ఆధ్యక్ష,ప్రధాన కార్యకార్యదర్శులకు

ప్రస్తుతము మండలముల నందు విద్యాపరమైన ఆంశములను నిర్వర్తించుచూ,దానితో పాటుగా పరిపాలన పరమెనటువంటి ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీసు పరమైన ఆంశములను కూడా నిర్వర్తించుట యందు మండలవిద్యాశాఖాధికారులకు చాలా కష్టముగా యున్నది అనుటలో అతిశయోక్తిలేదు. అదే విధంగా మండలంలోని ఉపాధ్యాయులకు అవసరమయ్యే కనీస సమాచారము మరియు దానిక సంబంధించి ఫారాలు తెలుసుకొని మండల విద్యాశాఖాధికారులకు సహాయసహాకారాలు అందించుటలో మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బాద్యత వహించాలిఅనుటలో కూడా అతిశయోక్తి లేదు. మండల విద్యాశాఖాధికారులు మరియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు  మండలంలో ఒకవైపు విద్యార్ధులు యొక్క అభివృద్ధికి,మరొక వైపు ఉపాధ్యాయులకు సంబంధించి సేవలు సక్రమంగా అందించినచో మండలము నందు విద్య ఎంతోసర్వతోముఖాభివృది చెందును. కాబట్టి మండల విద్యాశాఖాధికారులు విద్యార్ధుల యొక్క అభివృదికి &ఉపాధ్యాయులకు అందించు సర్వీసు పరమైన సేవలు అద విధంగా అధ్యక్ష్య,ప్రధాన కార్యదర్శులు కూడా తమ వృత్తికి న్యాయం చేయడం&ఉపాధ్యాయులకు అందించు సర్వీసు పరమైన సేవలు అనేవి ఒకే నాణెమునకు వున్న బొమ్మ,బొంస లాంటివి అని గమనించాలని  కోరుచున్నాము.

మండలము  నందలి ఉపాధ్యాయులకు సంబంధించి పలు రకాల సెలవులను మంజూరు చేయుట,వేతన స్థిరీకరణలు(పదోన్నతి/6/12/18/24 సం॥ స్కేల్సు మంజూరు), పి.యఫ్, ఎ.పి.జి.యల్.ఐ.లోనులు,బదిలీ ఉత్తర్వులు, సంపాదిత సెలవులను మంజూరు చేయుట,వీటిని నగదుగా మార్చు కొనుటకు ఉత్తర్వులు మరియు పదవీవిరమణకు సంబంధించి అన్ని రకాల బెనిఫిట్స్ ఇప్పించుట యందు ప్రతి మండలము యందు ఎక్కువ శాతం **మండల విద్యా శాఖాధికారులు** & ఒక **క్లర్క్/సర్వీసు విషయాలలో అనుభవం కలిగిన సీనియరు ఉపాధ్యాయుడు** కష్టపడవలసిన అవసరం ఎంతైన ఉండుట వలన వీరు పాఠశాలలనందలి విద్యార్ధుల యెడల ప్రత్యేకమైన శ్రద్ధ వహించకపోవడం తదనుగుణంగా పాఠశాలల అభివృద్ధి కొంత వరకు కుంటుపడు  చున్నదనే ముఖ్యమైన భావనతో మేము ఉపాధ్యాయులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన ఉతర్వులు  మరియు కొన్ని కవరింగ్ లెటర్సు **మోడలు కాపీలు** ఈ వెబ్సైట్ నందు తయారు చేయడం జరిగింది.దీని వలన కొంత వరకైన మండలము నందలి విద్యాశాఖాధి కారుల వారికి మరియువీరికి సహాయం చేయు క్లర్క్/సీనియరు ఉపాధ్యాయులకు మరిముఖ్యంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఉపయోగ పడునని ఉద్దేశ్యంతో అనుభవంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

దీనికి గాను సహాయ, సహాకారంలు అందించిన మా తోటి ఉపాధ్యాయులకు,మిత్రులకు మండల, జిల్లా,రాష్ట్రస్థాయి యస్.టి.యు.ప్రతినిధులకు మరిముఖ్యంగా ఎంతో తోడ్పాటును మా వెనుక నుండి పరోక్షంగా సలహాలు/సూచనలు అందించు పిడుగురాళ్ళ మండల సీనియరు ఉపాధ్యాయులకు అభినందనలు.

మేము పొందు పరచినటువంటి  మోడలు ఉత్తర్వులు & కవరింగు లెటర్సు  కాపీలందు ఏదైన పొరపాటును గ్రహించిన యెడల సహృదయంతో మాకు తెలియ పరచి భవిష్యత్తు నందు ఇటువంటి కార్య క్రమములు చేయుటకు మంచి సూచనలు ఇవ్వగలరని వినయపూర్వకంగా తెలియపరచు కొను చున్నాము.

**ఇట్లు,**

**శ్రీ డి.దేవరత్నం,స్కూలు అసిస్టెంట్ (మాథ్స్)**
**జి.ప.ఉ.పాఠశాల,బ్రాహ్మణపలి.9949407437**

**శ్రీ షేక్ మహామ్మద్ రఫీ,సె.గ్రే.టీ.**
**మం.ప.ప్రా.పాఠశాల,పిడుగురాళ్ళ9290794844**